# వెన్నెల విసనకర్ర

పాలంకి వెంకట శ్రీరామచంద్రమూర్తి



మంగమ్మకు ఇటీవల భర్త లచ్చిరాజు మీద అనుమానంగానే ఉంది.

'అందరూ ఐదుకొట్టేసరికి ఆఫీసుల నుంచి వస్తోంటే మీరు రాత్రి తొమ్మిదైనా రారేం?'

'మా ఆఫీసరుకు నేనంటే నమ్మకం. ఇతరులకు వప్పగించడానికి వీల్లేని ఫైల్లు కొన్ని నాకిచ్చి రాయిస్తోంటాడు!' అనో, 'స్నేహితులు పట్టుబట్టి సినిమాకు లాక్కుపోయారు!' అనో ఇలాగే రోజూ ఓ సాకుచెప్పి నమ్మేయమంటాడు.

ఒకొక్కక్క రాత్రి మెలకువొచ్చిచూస్తే పక్కమీద కనపడదు. 'ఏమండీ?' అని ప్రశ్నిస్తే, 'ఉక్క మూలాన నిద్రపట్టింది

కాదు. అలా పోయి నడిచివస్తే, నిద్ర రావచ్చునని వెళ్ళేను.' అని అబద్ధమాడేస్తున్నాడు.

ఆమె వడియాలు ఎండబెట్టడానికి డాబామెట్లెక్కుతూంటే ఆయాసమనిపించి, 'ఈ మెట్లెక్కడానికే ఇంత శ్రమ అనిపిస్తోందేమిటి ఖర్మం?' అనేసరికి అతడు, 'ఖర్మానికేముంది? ఒళ్లు విపరీతంగా పెంచేసుకున్నావ్! ఆయాసం కాక మరేమిటి?' అన్నాడు.

'ఈ లావు నేను బుద్ధిపూర్వకంగా తెచ్చుకున్నానా? ఇంతకీ లావెక్కనంత మాత్రాన కట్టుకున్న పెళ్లాంమీద ఉండవలసిన అభిమానం కాస్తా మాయమైపోవలసిందేనా? పెళ్ళైనప్పుడు నేనూ సన్నంగా నాజూకుగానే ఉండేదాన్ని. నలభై ఐదేళ్ళ



పైబడ్డాకకూడా ఆ నాజూకు తనం కూచోమంటే కూచుంటుందా ? ఆ మాట కొస్తే, మీకూ నాతోబాటు ఏళ్ళొస్తున్నాయిగా ?......ఏళ్ళొచ్చినకొద్దీ బుద్ధి పెరగాలిగాని పెడదారిని పట్టకూడదు !'

'పెడదారిని పట్టడం యేమిటి ?' అన్నాడు లచ్చిరాజు.

'పెడదారి గాకపోతే యాభైయ్యేళ్లొచ్చాక యీ షోకు లేమిటి ?'

'షోకుల కేమున్నాయ్ ? ఓ సిల్కు లాల్చీ వేసుకోకూడదా ?'

'సిల్కు లాల్చీయేనా ? బంగారు గుండీల్లు కావలసొచ్చాయి !......అవి అటుంచండి. ఆ సెంట్లూ, ఘుమ ఘుమలూ—ఉండవలసిన వయసులో లేనివన్నీ ఇప్పుడెందు క్కావలసొచ్చాయ్ ?'

అప్పుడు వయసే సింగారం. సెంట్లూ, పౌడర్లూ ఇప్పుడే కావాలి ! అంటూ అతడు బయటకు పోయాడు.

సిల్కులూ, సెంట్లేకాదు. నూట అరవైదాకాపోసి రిష్టువాచీ కొన్నాడు. 'ఎక్కడిదీ డబ్బూ ?' అంటే 'ప్రమోష నిచ్చారు ఆఫీసులో' అంటాడు. ఇటీవల తరుచూ ఇంటిపట్టునే ఉండటం లేదతడు. 'ఎక్కడ కెళ్ళేరు ?' అంటే 'క్యాంపుకి' అనేస్తున్నాడు. మరోసారి, 'మన గ్రామం వెళ్ళేను. శిస్తు వసూలు చేసుకొచ్చాను,' అన్నాడు.

'ఏదీ శిస్తు ? ఎంత వసూలైంది ?'

'రెండువందలు. బ్యాంకులో వేశాను.'

'అంతా వత్తిది !' అనుకుంది మంగమ్మ. 'బ్యాంకూ లేదు, గింకూ లేదు. అంతా తీసుకుపోయి, ఏ వన్నెల విసనకర్రకో పోస్తున్నాడు !'

ఆ నగరంలో ఎన్నో వ్యభిచార గృహాలున్నాయనీ, పోలీసులు ఆ అవినీతిని నిర్మూలించడంకోసం ఆ గృహాల పైన దాడిచేస్తోంటారనీ, ఆ వ్యాపారం నడుపుతోన్న వాళ్లని అరెష్టు చేస్తోంటారనీ ఆమె పత్రికలో అప్పుడప్పుడు పడుతో ఉండడం చూచింది. 'ఐనా ఆ అవినీతి అలానే ఉండిపోతోంది. ఎందుకుండదు ? తన మొగుడు లాంటి మగవాళ్లున్నంత కాలం, డబ్బు కక్కుర్తితో దేనికైనా సిద్ధపడే స్త్రీలూ ఉంటారు !'

'ఆ రంగేళీ ఎవర్తో తెలిస్తే బాగుండిపోను !' అనిపించింది మంగమ్మకి. దాన్ని కనిపెట్టి, 'నీ మొహం మండా ! నా మొగుడే దొరికాట్టే నీకు ?' అని మొహం తగలేద్దా మనిపించింది. మళ్లీ 'దాన్ననేం లాభం, మన బంగారం మంచిది కానప్పుడు ?' అని పూర్వపక్షం చేసుకుంది.

'కానీ ఓ లాభం లేకపోలేదు. వాళ్లిద్దరూ ఉండగా పట్టుకుంటే, తన మొగుడికి, 'రహస్యం' బైట పడిపోయింది గదా అని సిగ్గూ, పశ్చాత్తాపం కలగొచ్చు. ఇంక తన పన్నాగాలు పారవని బుద్ధిగా ఇంటిపట్టున ఉండవచ్చు.'

కాని అది ఎవర్తో, దాని ఇల్లెక్కడో ఎలా తెలుసుకోడం ?

మంగమ్మకు చిల్లర కావలసివచ్చి అతని కోటు జేబులో చెయ్యి పెట్టేసరికి వందరూపాయల నోట్ల కట్ట తగిలింది.

'ఇవెక్కడివి ?'

'పొలం అమ్మేశాను.'

'నాతో చెప్పరే కాదేం ?'

'నీ కిష్టం ఉండదని.'

'నా కిష్టముండదని తెలిసి కూడా ఎందుకమ్మినట్లు ?'

'కొత్త చట్టా లొస్తున్నాయి. ఇంక శిస్తులు వసూలు చేసుకోవడం కష్టమై పోతుంది.'

'ఐతే ఈ సొమ్మేంచేస్తా రిప్పుడు ?'

'తీసుకెళ్లి బ్యాంకులో వేసి వద్దామనే జేబులో పెట్టేను.'

'ఏ బ్యాంకండీ అది ?'

నగరంలో అన్ని బ్యాంకులున్నప్పుడు ఏదో ఓ పేరు చెప్ప లేక పోతాడా ? తడుముకోకుండా చెప్పేశాడు.

'సొమ్ము చేతికొచ్చింది గనుక నాకో కాసులపేరు చేయించకూడదూ పోనీ ?'

'బ్యాంకు వాళ్లిచ్చే వడ్డీ వేణ్ణీళ్లకు చన్నీళ్ల మల్లే కాస్త ఆధారంగా ఉంటుంది.'

అదెవర్తో తన మొగుడి చేత పిత్రార్జితాన్ని కూడా అమ్మించి తోడుకుంటోం దన్న తలంపు రావడంతోనే మంగమ్మకి దుఃఖం ఆగిందికాగ




"అక్షరాలేమో రెండు కండ్లతో బాగా చదివావు. మరి "C" బోర్డు ఒక కన్నుతో బాగా చూపావు. రెండో కన్నుతో చెప్పలేక పోవట మేమిటి ?"

"నా కున్నది ఒంటికన్నే కదండీ ! మరోటి గాజుది."

'ఏడ్చి ఏం సాధించగలం ?' అనుకుంది. తన భర్తనూ, ధనాన్నీ హరిస్తోన్న ఆ జారిణి ఎవర్తో కూపీ లాగించాలి. ఈ పనిలో తనకు తోడ్పడే వారెవరూ అని ఆలోచించే సరికి ఆమెకు సరోజ జ్ఞాపకానికొచ్చింది.

'నువ్వు ఏ ఆఫీసులోనమ్మా పనిచేస్తున్నావూ ?' అని ఆ మధ్య అడిగితే ఆ అమ్మాయి ఏదో పేరు చెప్పింది. ఆ ఇంగ్లీషుపేరు మంగమ్మకు అర్థం

కాలేదు గాని అది నేరాల కూపీ తీసే ఆఫీసని మాత్రం తెలిసింది.

ఆమె సరోజతో వాళ్ళ కార్యాలయానికి వెళ్ళింది. అక్కడివాళ్లు సంగతంతా విని నవ్వుతూ, 'హత్యల్లాంటి నేరాల కూపీలు ఎన్నో తీశాం. ఇలాంటి కేసు మాదాకా ఇంతవరకూ రాలేదు.' అన్నారు.

'అదెవర్తో కనుక్కోడం కష్టమా ?' అంది మంగమ్మ.

'కష్టాని కేముందండీ ? మా మనుషులు నాలుగురోజులు వెంటబడితే ఎవరెక్కడకు వెడుతున్నదీ, ఏం చేస్తోన్నదీ ఇట్టే కనిపెట్టేస్తారు. మేం చెప్పే దది కాదు. మీ బంగారం మంచిది కాదని తేలిపోయాక అవతలి మనిషెవర్తో తెలియకపోతేనేం ? మీరు స్వయంగానో, మీ బంధువులచేత చెప్పించో మీ ఆయన్ని దారిలోకి తెచ్చుకోవాలిగాని — '

'తన గుట్టు బైట పడిందని తెలిస్తే గాని మా ఆయన దారికి వస్తాడనా ?' అంది మంగమ్మ. 'మీ ఫీజు ఎంత ఔతుందో ఇచ్చుకుంటాను. ఈ ఉపకారం చేసిపెట్టండి.' అని వప్పించి, ఇంటికి చేరుకుంది.

ఆ దరిమిలాన ఆమె లచ్చిరాజు చెప్పే అబద్ధాలన్నిటికీ చిఱునవ్వుతో స్వాగతమిచ్చేది. 'ఇంకెన్నాళ్లాడతారులెండి ఈ నాటకం ?' అనుకుని తృప్తిపడేది.

వారం రోజులు గడిచాయి. ఆమె తన భర్త బట్టల బీరువా సొరుగును ఎందుకో లాగేసరికి అందులో అట్టపెట్టె ఒకటి ప్రత్యక్షమైంది. తెరచి చూసేసరికి ముఖమల్ లైనింగుపైన మిలమిల్లాడుతో మామిడిపిందెల నెక్‌లేస్ కనపడింది. 'దానికి సమర్పించడానికి కొన్నాడు !... ఇంత డబ్బెక్కడిదో మళ్ళీ ? ఆ కమలాపురం భూమికూడా అమ్మెయ్యలేదు కదా ?......ఏమైనా ఈ నగను దానికి దక్కనియ్యకూడదు !' అనుకుంటూ ఆమె ఆ పెట్టెను తీసుకుపోయి దాచేసింది.

లచ్చిరాజు స్నానాల గదినుండి వచ్చి పంచకోసం డ్రాయరు తెరిచి, 'ఇందులో అట్ట పెట్టెగాని తీశావా ?' అన్నాడు.

'ఏం పెట్టె ?'

'నెక్‌లేసు పెట్టె.'

'మనకి నెక్‌లేస్ ఎక్కడిది ?'

'ఎక్కడిదేమిటి ? కొన్నాను.'

'ఎవరి కోసం ?'

'ఎవరి కోసమేమిటి ? నీ కోసమే. ఆ మధ్య కాసుల పేరు మీద మోజు పడ్డావుగా ?'

"నాకోసమేట ! ఎంత అబద్ధం ! గుట్టు బైట పడిందికదా అని 'నీ కోసమే !' అంటున్నాడు. ఎంత సామర్థ్యమో !" అనుకుంది మంగమ్మ. 'నిజంగా నా కోసమే ఐతే ఇలా తెస్తున్నానని చెప్పలేదే ?...ఇంతకీ ఇప్పు

దింత సొమ్మెక్కణ్ణుంచి వచ్చినట్లు ?' అని అడిగేసింది.

'ఎక్కణ్ణుంచి వస్తే నీ కెందుకు ?' అని ఆతడు చిరాకు పడ్డాడు. 'ఇంతకూ అదేమైనట్టు ?'

అంతలో- వీధి తలుపు తట్టిన చప్పుడైంది. మంగమ్మ వెళ్లి తలుపు తీసే సరికి పోలీసులు ప్రత్యక్షమయారు !

ఆమె నిర్ఘాంతపోయి, 'ఎందుకొచ్చారు ?' అన్నట్టుగా చూసింది.

ప్రాన్పడి నిలిచిన లచ్చిరాజును సమీపించి, అరదండాలు తగిలించారు పోలీసులు !

ఇల్లంతా సోదా చేశారు. లచ్చిరాజు బట్టల మడతల క్రింద రకరకాల రిష్టు వాచీలు, పార్కరు పెన్నులూ, బంగారపు కణికలూ దొరికేయి !

'ఇవన్నీ ఎక్కడివి ?' అని ఆశ్చర్యపోయింది మంగమ్మ.

ఆమె తీసి దాచిన నెక్లేసు కూడా పోలీసులు బయటకు లాగేరు. దాన్ని చూడటంతోనే లచ్చిరాజు, 'అది నా భార్యది. ఆమె కిచ్చెయ్యండి' అన్నాడు.

'ఆ సంగతి కోర్టువారు నిర్ణయిస్తారు. అంతవరకూ దీన్నికూడా చోరీఆస్థి జాబితాలో చేర్చవలసిందే' అన్నాడు ఇనస్పెక్టరు.

'చోరీ ఆస్థి ఏమిటి ? ఇవన్నీ దొంగ సొమ్ములా ?' అన్నదామె గద్గదికతో.




అయ్యో, అయ్యో, మీ అసాధ్యంకూలా. వాకే చూపిస్తున్నారే, స్టాప్‌బోర్డు. ఇది.... యిల్లన్న సంగతి....

'ఏమీ ఎరగనట్టే మాటాడుతున్నావే ?...ఔన్లే. ఘరానా దొంగగారి భార్య ఘరానాగానే మాటాడాలి మరి ?' అన్నాడు ఓ కానిస్టేబులు.

'ఆవిణ్ణేమీ అనకండోయ్. ఈ నేరాన్ని కూపీ తీయించినందుకు ఆమెకు బహుమతి ఇప్పించాలి!' అన్నాడు ఇనస్పెక్టరు.

'నేనా కూపీ తీయిస్త !'

'మీ ఆయన ఎవర్తో వన్నెల విసనకర్రవెంట బడ్డాడన్న అపోహతో నువ్వు ఆ డిటెక్టీవులను తగిలిస్తే అసలు సంగతి బైటపడిపోయింది. ఒక్కొక్కప్పుడు నేరాలు ఇలాగే చిత్రంగా బైటపడుతోంటాయి.

మంగమ్మ కుప్పలా కూలిపోయింది !